నెల్లూరు నిమ్మ పరిశోధనా కేంద్రం

# కల్పవల్లి కావలసింది కాగితం పువ్వుగా మారింది!

వెంకటగిరి సమీపంలోని నెల్లూరు వద్ద వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నెలకొల్పిన నిమ్మ పరిశోధనా సంస్థకు పురిటిలోనే సంధి కొడుతున్నది. మెట్ట ప్రాంతం రైతుల పాలిట కల్పవల్లిగా తయారుకాగలదను కున్న సంస్థకాస్త – కాగితం పువ్వు మాదిరి తయారౌతున్నది.

నెల్లూరు జిల్లా రైతాంగానికి జనార్దన రెడ్డి ముఖ్యమంత్రిత్వం ఫలితంగా

**జిల్లావార్తలు**

సిద్ధించిన ఒకే ఒక సంస్థ నిమ్మ పరిశోధనా కేంద్రం. వ్యవసాయ మంత్రిగా వున్నప్పుడే కృషి ప్రారంభించి, ముఖ్యమంత్రి అయిన తొలి రోజుల్లోనే ఫైలును పరుగులు పెట్టించి, తన చేతి తోనే శంకుస్థాపన కూడా చేశారు. శ్రీ జనార్దన రెడ్డి; ఇది సక్రమంగా, సమగ్రంగా, సమర్థ వంతంగా పనిచేస్తే వెంకటగిరి, గూడూరు ప్రాంతాలలోని నిమ్మ రైతులకు మహోపకారం జరుగుతుంది. ఫలవృక్ష పరిశోధనాలయాల ద్వారా హిమాచల్ ప్రదేశ్, నాగపూర్ వంటి ప్రాంతాలలో రైతులు ఎంతటి ఆర్థికాభివృద్ధి సాధించిందీ మనం చూస్తూనే వున్నాం. ద్రాక్ష పళ్ళ పరిశోధన తెలంగాణా రైతులకు చేసిన మేలు ప్రత్యక్షంగా చూశాము. నిమ్మ చెట్లకు సంబంధించీ అటువంటి ఉపకారం జరిగే వీలువుంది.

కాని ఎంతో సదాశయంతో, సత్సంకల్పంతో ప్రారంభమైన ఈ సంస్థకు అధికారులు నిర్వీర్యం చేస్తున్నారు. శంకుస్థాపన జరిగి ఆరేడు నెలలు దాటినా ఇప్పటికి ఒక్క నిమ్మ చెట్టు నాటలేదక్కడ. వంద ఎకరాల విస్తీర్ణంలో కేవలం 10 ఎకరాలు దున్నించారట. అంతే! తక్కిన భాగంలో చెట్లు, పుట్టలు సైతం కొట్టలేదు. 25 లక్షల రూపాయల నిధులున్నా, కనీస పరికరాలు కొనే దిక్కులేదు. ఒకే ఒక పార, ఒక్క గడ్డపార వున్నాయి. కేంద్రంలో నీళ్ళకోసం ఒక బోరువేశారు. అది ఫెయిల్ అయింది. తిరిగి ప్రయత్నించే వారేలేరు.

దీని కంతా కారణం నిర్వాహకుల అసమర్థత, అలక్ష్యం. ఫలవృక్షాలతో ఏ సంబంధమూ లేని ప్లాంట్ పాథాలజిస్టును కేంద్రం అధిపతిగా నియమించారు. ఆయనకు నిమ్మచెట్టంటే ఏమిటో తెలియదు. పైగా తిరుపతి కాపురం. రోజూ రైలు ప్రయాణం. రైలు లేకుంటే ఆయనరాడు. వచ్చినా ఆఫీసుకే పరిమితం. కేంద్రానికి చుట్టపు చూపుగా తప్ప వెళ్ళడట. కేంద్రానికి వెళ్తే ఆయనకు తిరుగు రైలు దొరకదు. అసలు అధిపతే వారానికొక రోజు కూడా కేంద్రానికి వెళ్ళలేనప్పుడు, ఇక అక్కడ పనిచేసేవారెవరు? చేయించే వారెవరు? ఆ ఒక్క అధికారి నిర్లక్ష్యం వల్ల ఇంత కీలకమైన సంస్థ పాడుపడి పోతుంటే, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏమి చేస్తున్నది?

ముఖ్యమంత్రి గారు స్వయంగా జోక్యం చేసుకొని చక్కదిద్దితే తప్ప, ఈ కేంద్రం ముందుకు కదలదు.



రంగనాయకుల స్వామి దేవస్థానంలో కళ్యాణ మండప నిర్మాణానికి శంకు స్థాపించిన సభలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మంకు వెంకటేశ్వర్లు, ఎమ్పీ మాగుంట సుబ్బరామరెడ్డి, ఎమ్మెల్యే జె.కె.రెడ్డి.

# పెండ్లిండ్లు

విద్యార్థి దశనుండి కాంగ్రెస్ సంస్కృతి ఒంట బట్టి, కాంగ్రెస్ వాదిగానే తొణుకు బెణుకులు లేకుండా నిలకడగా, నిశ్చలంగా వున్న మాజీమంత్రి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి మనుమరాలు; అంటే కంటి డాక్టరు, వ్యక్తిగా శాంత సౌజన్య నిర్మల స్వభావుడు శ్రీ సహజానందరెడ్డి కుమార్తె శ్రీ విద్య; హైదరాబాదు న్యాయవాది శ్రీ డి.రెడ్డెన రెడ్డి కుమారుడు ప్రసాద్ రెడ్డి బి.కాం; ఎల్.ఎల్.బి పరిణయం 22 తేది రాత్రి తిరువాసూరులో జరిగింది.

× × ×

ఒడిదుడుకులు లేని నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నెల్లూరీయుడు శ్రీ పి.రాజగోపాలయ్య కుమారుడు; స్వయంకృషితో, స్వయం ప్రతిభతో ఇండియాలో యం.టెక్, అమెరికాలో యం.యస్.చేసి మెరిట్‌తో అక్కడే ఉద్యోగంపొందిన, సమ్రత, నిరాడంబరత, నిగర్వత గలిగి పాతకొత్త విలువల మేలుకలయిక వుణికి పుచ్చుకొన్న నవయువకుడు శ్రీనివాసులు; విశాఖవాసి, ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు శ్రీ యస్. వి. యస్.జె.వి రామచంద్రరావు కుమార్తె, విద్యా వినయ గుణ సంపన్న డాక్టర్ పద్మ వివాహం 11 తేది విశాఖపట్నం ప్రహ్లాద ప్రార్థనా మందిరంలో జరిగింది.

× × ×

స్నేహశీలి అయిన ఆత్మకూరు న్యాయవాది, అంటే ఇటీవలే ఇన్‌కంటాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సభ్యుడుగా సెలక్టయిన హైదరాబాదు అడ్వకేటు శ్రీ యస్. ఆనందరెడ్డి అన్న శ్రీ యస్. మహదేవరెడ్డి పుత్రుడు జనార్దన రెడ్డి; జలదంకి – శ్రీ పూనూరు వెంకటరెడ్డి కుమార్తె పద్మజ పెండ్లి 22 తేది ఆత్మకూరు రామకృష్ణా థియేటర్‌లో జరిగింది.

× × ×

నెల్లూరు – నూరుపైసల ఏ.సి అనుచరుడు, కాంగ్రెస్ వాది, మున్సిపల్ కౌన్సిలరు, నిష్కపటి యైన కీర్తి శేషుడు వాకిచర్ల వీరయ్య మనుమరాలు, తండ్రి

కొరవ 7 పేజిలో




## శ్రద్ధాంజలి

కర్నూలు జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంటు

### శ్రీ పాలంకి రవీంద్రనాథ్ శేషన్

19.12.91 తేది జరిగిన ప్రమాదంలో ఆకస్మికంగా మాకు దూరమైనాడు. ఆయన ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

తల్లి : పాలంకి సావిత్రిదేవి

చెల్లెండ్లు
శ్రీమతి జె.రజనీప్రభ
శ్రీమతి ఎమ్. రాధిక
శ్రీమతి ఎస్. రమాదేవి
శ్రీమతి కె. రాజ్యశ్రీ
శ్రీమతి కె. రాధారాణి

మేనల్లుళ్ళు – మేనకోడండ్రు

మరదళ్ళు : పాలంకి మంజుల, ఉషారాణి

భార్య : పాలంకి రాజేశ్వరి

బావమరుదులు
శ్రీ జె.వెంకట్రావు
శ్రీ యమ్. శ్రీనివాసరావు
శ్రీ యస్. రవీంద్ర
శ్రీ కె. వెంకటప్రకాష్
శ్రీ కె. శ్రీనివాస్

కుమారుడు : ప్రశాంత్

# జయప్రద రాజకీయ రంగ ప్రవేశం చేస్తుందా?

''ఏప్రైటోళి'' అనే తమిళ చిత్రంలో విజయకాంత్ సరసన నటిస్తున్న జయప్రద కొత్త గెటప్‌తో కనిపించింది '' ఎం.పి గా నటిస్తున్నాను. అంటే, దాలామంచి ఎం.పి. సుమండీ ! నేనే మహిళనూ అనుకరించి నటించడం లేదు'' అంది నవ్వుతూ. అంటే, ఆ మరక విజయశాంతి మీద అని అనుకోవాలి మనం. '' ఉత్తరోత్తరా నేను రాజకీయాలలోకి ప్రవేశించవచ్చు; అందుకే వేషం నాంది. తెలుగులో నాకు అవకాశాలు రాక అని కాదు ఇప్పుడొచ్చే కొత్త అమ్మాయిలు సిగ్గూ శరమూ లేకుండా నటిస్తున్నారు. వాళ్ళతో పోటీ చేయాల్సిన ఖర్మ నాకేం పట్టలేదు. వాళ్ళకు ఆక్టింగ్ చేత గాదు గనుక ఆకట్టుకునే విద్యలు ప్రదర్శిస్తున్నట్లుంది. మరీ అన్యాయం '' అని వాపోయిందామె.

## తమిళ కన్నడ హీరోల కావేరీ వివాదం

కర్నాటక ముఖ్యమంత్రి బంగారప్ప కన్నడ హీరో రాజ్‌కుమార్ వియ్యంకులు బంగారప్ప కొడుకు కుమార

> మద్రాసు
> సినిమా
> వార్తలు

బంగారప్ప, రాజ్‌కుమార్ ఇద్దరు కొడుకులు కన్నడ సినిమా హీరోలు తమిళంలైన ''శాంతి– క్రాంతి'' చిత్ర దర్శకుడు రవిచంద్రన్‌కు కన్నడంలో నెంబర్–1 హీరోగా పెద్ద డిమాండ్ ఉంది తమ రాష్ట్రంలో ఒక తమిళ హీరోకి ఇంత పాపులారిటీ ఉండడం, తమ పుత్రులకన్నా ఎక్కువ ఫాలోయింగ్ ఉండడం బంగారప్పకు, రాజ్‌కుమార్‌కు మొదట్నుంచి కన్నెర్రగానే ఉంది. కావేరి వివాదం చిలికి చిలికి గాలివాన అయిన నేపథ్యంలో కర్నాటక తమిళుల పట్ల జరుగుతున్న దాడులలో ప్రధాన అస్త్రం రవిచంద్రన్ మీద సంధించబడింది. బెంగుళూరు రాజాజీనగర్‌లోని అతని భవంతి మీద దాడి చేసిన దుండగులు ఎంతో ఆస్తి నష్టం కల్గించారు. మరో వంక ''కర్నాటక రాష్ట్రంలో పంజాబ్ తరహా పరిస్థితి ఏర్పడుతుందని బంగారప్ప హెచ్చరిక చేసిన దాదిగా రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆయనకు వ్యతిరేకంగా తలెత్తిన అసమ్మతిని అణచేందుకు చేసిన ప్రయత్నం చివరికి తాను తీసుకున్న గోతిలో తానే పడేటట్లు చేశాయని పలువురి అభిప్రాయం. కన్నడ హీరో రాజ్‌కుమార్ నేతృత్వంలో కర్నాటకలో ఒక కొత్త ప్రాంతీయ పార్టీని నెలకొల్పే ప్రయత్నాలు తెరవెనుక కొనసాగుతున్నాయి.

## ఎన్.టి.ఆర్ నుంచి నేర్చుకోదగ్గవి

రాజకీయరంగంలో ప్రవేశించిన దాదిగా ఎన్ని వేషాలు వేసి, ఎన్ని తప్పటడుగులు వేసినా దర్శక నిర్మాతగా, నటుడుగా ఎన్.టి.ఆర్‌నుంచి ఇప్పటియువతరం నేర్చుకోవలసింది కొంత లేకపోలేదు ''రాజకీయాలలో పరాజితుడనై నేను మళ్ళీ సినిమాలలో నటిస్తున్నానని ఎవరైనా అనుకుంటే అది వారి అజ్ఞానం. నేనెప్పుడు కన్నూ

కొరవ 11 పేజీలో

# తెలుగు సినిమాల్లో ఇక పాముల సీజన్

పాములతో సినిమాలు తీయడంలో సిద్ధహస్తుడు రామనారాయణ. ఈయన తమిళంలో తీసిన చిత్రం ఫ్లాప్ అయింది గాని అదే తెలుగులో ''నాగమ్మ'' గా విజయవంతమైంది. అసలు తెలుగు చిత్రాన్ని చూసిన కొనుగోలుదారులు పెదవి విరిచి వెళ్ళిపోయారు. దానితో ఆయనే డిస్ట్రిబ్యూషన్‌కిచ్చి స్వయంగా విడుదల చేశారు. డబ్బులొస్తున్నాయి. ఆ ఉత్సాహంతో సంవత్సరానికి మూడు తెలుగు చిత్రాలు తీస్తాడట జనవరి 1నుంచి ప్రారంభమయ్యే ''నాగబాల'' చిత్రంలో బేబి షామిలితో పాటు పాము, ఏనుగు పాల్గొంటాయి ఈయన గతంలో ''పున్నమినాగు'' చిత్రానికి కథ, ''నాగదేవత'' చిత్రానికి కథ, దర్శకత్వం నెరపారు. మన తెలుగు ఆడపడుచులకు పాములంటే ఉండే భయభక్తులను తమిళుడు రామనారాయణ 'క్యాష్' చేసుకుంటున్నాడు. ఈ ప్రేరణతో ఒకరిద్దరు తెలుగు నిర్మాతలు పాములతో సబ్జెక్ట్స్ కోసం వెతుకుతున్నారు. ఇక కొంత కాలం వరకు పాముల సీజన్ అన్న మాట !



అమ్మరాజీనామలో శారద, సత్యనారాయణ

# మళ్ళీ విజయ నాగిరెడ్డి చిత్రం

విజయా ప్రొడక్షన్స్ పతాకంలో నాగిరెడ్డి చక్రపాణి నిర్మించిన ''షావుకారు, పాతాళభైరవి, పెళ్ళి చేసి చూడు, మిస్సమ్మ, అప్పుచేసి పప్పుకూడు, గుండమ్మ కథ'' చిత్రాలను ఎవరు మరచిపోగలరు? చాలా కాలం తర్వాత విజయా ప్రొడక్షన్స్ పతాకంలో ఒక ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని నిర్మించడానికి బి. నాగిరెడ్డి సన్నాహాలు చేస్తున్నారన్న విషయం ఉత్తమాభిరుచిగల ప్రేక్షకులకు మహదానందం కల్గించగలదు.

# అపహాస్యం తప్ప హాస్యం లేదు అత్తింట్లో అద్దె మొగుడు

శారద అనే యువతి తన చిన్నారి కూతుర్ని చీరకొంగుకు కట్టుకొని నీటిలో దూకి ఆత్మహత్యకు పూనుకుంటుంది తన ప్రాణం తీసుకోవటం సరే, మరి కూతురు ప్రాణాన్ని కూడా అంతం చెయ్యాలనుకోవడం ఏమిటి ? జీవితంలో ఎంతో నరకం అనుభవించి విరక్తి కలిగిన వ్యక్తికే ఆత్మహత్య సాధ్యమవుతుంది. తనలాగే తన కూతురు కూడా నరకయాతన అనుభవించకూడదని ఆ పిల్లను గూడా తనతో పరిసమాప్తం చెయ్యాలనుకుంటుందేమో !

ఇంతకూ శారద నరకం అనుభవించటానికి కారణం ఆడవారికి ఆడవారే శత్రువులు కావటం. సదరు ఆడవారితో అసమర్థులైన మగవారు తందాన తాన అనటం.

> చిత్రసమీక్ష
> ****
> గిద్దలూరు గోపాలరావు

శారద ఒక ఇంటి కోడలు. ఆ ఇంటి గయ్యాళి అత్త, చుప్పనాతి ఆడపడుచు, అత్తను చూచి బెదిరే మామగారు, ఆడంగి లాంటి ఇంటి అల్లుడు. అసమర్థుడైన శారద భర్త, నిరుద్యోగి అయిన శారద మరిది గోపి ప్రీత్యర్థం అప్పుడప్పుడు శారద వీపు మీద మద్దెల్లా వాయిస్తుంటాడు. ఇక మిగిలింది గోపి ; ఇతను వదినగా శారద పట్ల సానుభూతి చూపుతాడు. శారద నానా రకాల రాపిళ్ళకు గురికావటానికి కారణం, అత్తగారు కోరినట్లు పుట్టింటి నుంచి డబ్బు తీసుకరాకపోవటం. ఈ నరకయాతనతో విసిగి ఆత్మహత్యకు పూనుకుంటుంది. తమ మాట చెల్లేవరకు కోడళ్ళను పీడించుక తినే అత్తలు, ఆడపడుచుల పైశాచిక దృష్టాంతాలను ఇది వరకు తెరమీద ఎన్నో చూదాము. స్త్రీలపై జరిగే అత్యాచారాలను గూర్చి పుస్తకాల్లో వ్రాస్తున్నారు. సినిమాల్లో

కొరవ 11 పేజీలో


నూతన సంవత్సర శుభాకాంక్షలతో

**Arun ICE CREAMS**

హాట్‌సన్ ఫుడ్స్ లిమిటెడ్, మద్రాసు.

అత్యంత ఆధునికమైన సాంకేతిక పరిజ్ఞానంతో
వందకు పైగా వివిధ రకాల ప్రియమైన రుచులతో
తయారు చేయబడిన అరుణ్ ఐస్‌క్రీమ్స్ లభించుచోటు

**HONEY MOON**

టౌన్‌హాలు ఎదురుగా, ట్రంకురోడ్డు, నెల్లూరు.

అరుణ్ ఐస్ క్రీమ్స్ స్పెషాలిటీస్

| | | |
|---|---|---|
| స్పానిష్ డిలైట్ | క్రంచి కారామిల్ | కసాటబాల్ |
| ఇటాలియన్ డిలైట్ | క్రీమ్ కుల్ఫి | ఐస్‌క్రీమ్ కేక్ |
| స్విస్ చాక్ | క్రంచ్ కోన్ | పీచ్‌మెల్బా |
| బాదంటొనంజా | బ్లాక్‌బ్యూటీ | చిక్కు |
| జెల్లి జంగిల్ | లిటిల్ లోటస్ | రోజ్ బాక్స్ |

ఇంకా ఎన్నో రకాలలో

వెన్నల చల్లదనానికి, తేనెల తియ్యదనానికి
మరోపేరు మా, మీ హనీమూన్ అరుణ్ ఐస్ క్రీమ్స్
తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలలో అత్యంత
ప్రజాభిమానం పొంది. నేడు ఆంధ్రాలో అడుగుపెట్టి
మీ ఆదరాభిమానాలకై ఎదురు చూస్తున్న

మీ

అరుణ్ ఐస్ క్రీమ్స్

గమనిక : 1stజనవరి నుంచి 20th జనవరి వరకు మాత్రమే ప్రతి Rs. 100/– కొనుగోలుపై 5% Discount కలదు. పార్టీలకు, వివాహ కార్యక్రమాలకు ముందుగా ఆర్డరు తీసుకొనబడును. ప్రత్యేక Discount కలదు.

